వైభవంగా మహా శివరాత్రి పూజలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజక వర్గాల్లోని శివభక్తులు బుధవారం మహా శివ రాత్రి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద భక్తులకు మజ్జిక ప్యాకెట్లు పంచిపెట్టారు. రాత్రి శివపార్వతుల కల్యాణం జరిపారు. ఈ సందర్భంగా ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. – సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ పట్టణ పరిధిలోని పాలగల్ ఛాయాసోమేశ్వర ఆలయంలో బుధవారం రాత్రి జరిగిన శివపార్వతుల కల్యాణానికి హాజరైన భక్తజనం


కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


ఆలయంలో అభిషేకం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు దంపతులు


కనగల్ : పగిడిమర్రి ఆలయంలో..


తిప్పర్తి: రామలింగాలగూడెంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తదితరులు


ఛాయ సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న నీలగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు


పానగల్‌లో ఐఏఎస్ అధికారి చంద్రమోహన్ దంపతుల అభిషేకం


నల్లగొండ బీటీఎస్‌లో స్పటిక లింగమల్లేశ్వర స్వామి ఆలయంలో మట్టితో చేసిన 40వేల లింగాలకు మొక్కుతున్న భక్తులు


నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతుల పూజలు


మునుగోడు శివాలయంలో..


మర్రిగూడ : ఇందుర్తిలో


పచ్చల సోమేశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు


నల్లగొండలోని కామేశ్వరరావు కాలనీలో గల ఉమామహేశ్వర ఆలయంలో..


పానగల్ ఛాయాసోమేశ్వర ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల కూచిపుడి నృత్య ప్రదర్శన


శాలిగౌరారం : చిత్తలూరు ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు


నకిరేకల్ : రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు

క్లుప్తంగా

మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా జానకి


బొడ్డుపల్లి జానకి

కట్టంగూర్: మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కట్టంగూర్‌కు చెందిన బొడ్డపల్లి జానకిని నియమిస్తూ బుధవారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జానకి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా మహాయజ్ఞం


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

నాంపల్లి: మండల కేంద్రంలోని శ్రీ ఉమానాగ లింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్స వాల సందర్భంగా బుధవారం మహాయజ్ఞం నిర్వహించారు. రాత్రి 8గంటలకు శివపార్వ తుల కల్యాణం వైభవంగా జరిపారు. ఈ కార్య క్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పూల వెంకటయ్య, చైర్మన్ పెద్దిరెడ్డి అనంత రెడ్డి, వైస్ చైర్మన్ వీరమళ్ల నాగరాజు, పానగం టి వెంకటయ్య, తిరుమణి శేఖర్, పూల యాదయ్య, మోహన్‌రెడ్డి, ఉప్పల సత్య నారాయణ, ప్రెస్ యాదయ్య, ఈశ్వరయ్య, చక్రి, సింగరపు గిరి, రామచంద్రం, సంపూర్ణ చారి, పరందాములు, మురళి పాల్గొన్నారు.

మైసమ్మ సన్నిధిలో బుల్లితెర నటుల పూజలు


నిరూపన్ దంపతులను సన్మానిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు

కేతేపల్లి: మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామం లో 65 నంబర్ జాతీయ రహదారి వెంట గల బంగారు మైసమ్మ ఆలయంలో బుల్లితెర నటు లు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. శివ రాత్రి సందర్భంగా హైద్రాబాద్ నుంచి ఖమ్మం కు వెళ్తున్న మూవీ ఆర్టిస్టు, బిగ్‌బాస్‌షో కాంటెస్టు మానస, కార్తీకదీపం టీవీ సీరియల్ హీరో నిరూ పన్ (డాక్టర్ బాబు), అతని సతీమణి మంజుల మార్గమధ్యలో గల బంగారు మైసమ్మ ఆలయా న్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఎస్‌డీసీఎస్ చైర్మన్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి వారికి స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకు లు డి.నాగేశ్వరావు, అల్లి అంజన్‌కుమార్, సం దీప్‌రెడ్డి, గుర్రం సైదిరెడ్డి పాల్గొన్నారు.

లిఫ్ట్ రైతుల సమస్యలు పరిష్కరించాలి


వేములపల్లిలోని లిఫ్ట్ పథకాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

వేములపల్లి: నాగార్జునసాగర్ ఎడమకాల్వపై ఉన్న లిఫ్ట్ పథకాలను ప్రభుత్వమే నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షుడు పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండలం లిఫ్ట్ పథకాన్ని ఆయన పరిశీలించి మాట్లా డారు. సాగర్ ఎడమకాల్వపై చాలా చోట్ల తూములు, షట్టర్లు, రహదారుల మరమ్మతు లు చేపట్టకుండా వదిలివేయడంతో నీరు చివరి ఆయకట్టు వెళ్లకపోవడంతో బీడు భూములుగా మారిపోయాయన్నారు. ఎడమకాల్వపై లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపకుం టే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట పాదూరి గోవ ర్ధని, వినోద్, చిరుమల్ల భిక్షం, రేనయ్య, పిచ్చిరెడ్డి, నాగయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం శ్రీ ఇష్ట కామేశ్వరస్వామి, వినాయకుడు, సుబ్రహ్మ ణ్యస్వామి సమేత అయ్యప్పస్వామి, ఆం జనేయ స్వామి ఆలయాల చుట్టూ సీసీ నిర్మా ణాలు చేపట్టిన దాతల సేవలు అభినందనీయ మని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ చైర్మన్ నక్కల రామాంజిరెడ్డి తన తాత అమ్మమ్మల జ్ఞాపకార్థం దేవాలయాల సముదాయంలో రూ.15లక్షలకు పైగా వ్యయంతో సీసీని నిర్మిం చారు. బుధవారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పను లను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవ ర్గంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, టి.చంద్రశే ఖర్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కనగల్: మండల కేంద్రంలోని శ్రీబండి రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దీం ట్లో భాగంగా బుధవారం ఆలయ వంశపా రంపర్య అర్చకుడు శంకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు వారం ఉదయం 7గంటలకు ఎదుర్కోలు అనంతరం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం జరగనుంది. 28న అగ్నిగుండాలు, మార్చి 1వ తేదీన స్వామి రథసేవ, అనంతరం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ అబాస్ దర్గా


ప్రార్థనల్లో పాల్గొన్న రవీంద్రకుమార్

చింతపల్లి : మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమా వత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పీకే మల్లెపల్లిలో గల సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం


పూజల్లో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మలన్నగుట్టపై శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు బుధ వారం అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయి. బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయ ణశాస్త్రి అర్చకత్వంలో గణపతిపూజ, స్వస్తి వాచనము, నవగ్రహ, అష్టదిక్పాలక, పంచ బ్రహ్మల, పంచాచార్య, క్షేత్రపాలక పూజలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణము చేసి సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ నుంచి భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఉత్సవ విగ్రహాలను మహిళలు, మంగళహారతులు నృత్యాలు, డప్పుచప్పుల్లతో గుట్టపైకి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీస ర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మెన్ చల్ల భిక్షంయాదవ్ సభ్యులు కొణతం నాగభూషణం, వలమల్ల మల్లయ్య, పోత గాని భాగ్యమ్మ, నారపాక రాజు, నరేష్, చల్ల నర్సింహ, ఎక్స్అఫీసియోమెంబర్ బేతోజు శశిధర్ దీక్షితులు భక్తులు మందడి సంతోష్‌రెడ్డి, కొండ మల్లేశం పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బాధితుల ధర్నా


ధర్నా చేస్తున్న బాధితులు

నల్లగొండ: తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలోని మునుగోడు రోడ్డులో బొబ్బిలి దామోదర్‌రెడ్డి వెంచర్‌లో ప్లాట్లు కొన్న కొనుగోలుదారులు బుధవారం నల్లగొండలోని ప్రకాశం బజార్‌లో ప్లాట్లు అమ్మిన వ్యక్తి షాపు వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2001లో మునుగోడు రోడ్డులో బొబ్బిలి దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి వెంచర్ చేయగా దాదాపు 80 మంది వరకు ప్లాట్లు కొన్నామన్నారు. అందులో బొబ్బిలి సుదర్శన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మరికొంత మంది కలిసి రిజిస్ట్రేషన్లు చేశాని తెలిపారు. అయితే 2018లో ఆ వెంచర్ అంతా బ్రహ్మంగారి దేవాల యానికి సంబంధించిందని భూమిగా దేవాదాయ శాఖ వారు బోర్డు పెట్టారన్నారు. దీంతో ఆ ప్లాట్లు కొన్న బాధితులు దామోదర్‌రెడ్డిని సంప్రదించగా కోర్టులో కేసు వేశారు. త్వరలో పరిష్కారం అవు తుందని చెబుతూ వస్తున్నాడని బాధితులు పేర్కొ న్నారు. మాకు ఆ ప్లాట్లు వద్దు వేరే చోట ప్లాట్లు ఇవ్వాలని, లేదంటే మా డబ్బులు మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వచ్చి రెండు మూడు రోజుల్లో యజమానులను పిలిపించి మాట్లాడతామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించి వెళ్లిపోయారు. ఈ విషయమై వన్ టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా ఇప్పటికే బొబ్బిలి దామోదర్‌రెడ్డి వెంచర్‌పై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు.

భీమానాయక్‌కు ఘన నివాళి

దేవరకొండ : పట్టణంలో బంజారా సేవా సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు రమావత్ భీమానాయక్ 8వ వర్ధంతిని బుధ వారం ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని భీమానా యక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లా డారు. నియోజకవర్గంలో గిరిజనులను ఏక తాటిపైకి తీసుకొచ్చేందుకు భీమానాయక్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్య క్రమంలో నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, అలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, బిక్కు నాయక్, లక్ష్మానాయక్, కిన్నెర హరికృష్ణ, పాపానాయక్, లక్పతినాయక్, చందర్ నాయక్, గోపాల్‌సింగ్ తదితరులు ఉన్నారు.

మునుగోడులో రోడ్డు విస్తరణ జరిగేనా!

- ప్రస్తుతం రోడ్డు ఇరువైపులా 33 ఫీట్ల నుంచి 40 ఫీట్ల వరకు విస్తరణ పనులు
- అక్కడక్కడా తక్కువ భూమి సేకరణ
- ఇటీవల పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- భవిష్యత్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మరింత పెంచాలని ఆదేశం


మునుగోడులో రోడ్డు కొలతలు వేయిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి (ఫైల్)

మునుగోడు: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు లో ప్రధాన రోడ్డు విస్తరణ పెంపుపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరిస్తున్నారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొర వతో ప్రభుత్వం నుంచి రూ.24 కోట్ల నిధులు మం జూరు చేయించి పనులు వేగంగా చేయిస్తున్నారు. అయితే ప్రస్తుతం విస్తరణ పనులు రోడ్డు మధ్య లోంచి ఇరువైపులా ఒకచోట 33 ఫీట్లు, మరో చోట 40 ఫీట్లు చేస్తున్నారు. దీంతో ఇటీవల మును గోడుకు వచ్చిన ఎమ్మెల్యే.. ఆర్‌అండ్‌బీ అధికారు లు, కాంట్రాక్టర్‌తో కలిసి రోడ్డును పలుచోట్ల కొలత లు వేశారు. అయితే ఒకచోట తక్కువగా.. మరోచోట ఎక్కువ భూమి సేకరించడంతో అసం తృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మునుగోడు విస్తరించనుందని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుం డా కనీసం 40 నుంచి 45 ఫీట్ల రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. దుకాణదారులు, ప్రజలు కూడా రోడ్డు విస్తరణ జరగాలనే కోరుకుంటు న్నారు. కొందరు దుకాణదారులు స్వచ్ఛంగా జాగా వదిలేస్తున్నారు. అయితే ఇప్పటికే దుకాణాలు, ఇళ్లు నిర్మించుకుంటున్న వారు మాత్రం 33 ఫీట్లకే రో డ్డును పరిమితం చేస్తారా.. పెంచుతారా అని అధికారుల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు మాత్రం ఈ విషయంపై మాకు ఎలాం టి ఆదేశాలు అందలేదని చెబుతున్నారు.

పోలింగ్ ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వొద్దు


కేతేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఎన్నికల సిబ్బందితో సెక్టోరియల్ అధికారి మధుసూదన్‌రెడ్డి


మునుగోడులోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చండూరు ఆర్డీఓ శ్రీదేవి


గట్టుప్పల్‌లో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బంది

కేతేపల్లి: నల్లగొండ- ఖమ్మం- వరంగల్ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురు వారం జరగనున్నందున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల సెక్టోరియల్ అధికారి, కేతేపల్లి తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కేతేపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌కు సిబ్బందితో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. కాగా ఈ కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న 53 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మునుగోడు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు నిర్ణీత సమయంలో లోగా ఓటుహక్కును వినియోగించుకోవాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి కోరారు. బుధవారం ఆమె మునుగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 58 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. ఆమె వెంట పోలింగ్ సిబ్బంది ఉన్నారు.

నకిరేకల్‌లో 202 మంది ఉపాధ్యాయ ఓటర్లు

నకిరేకల్: వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం జరగను న్నాయి. ఇందుకు సంబంధించి నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నకిరేకల్ మండలంలో నమోదైన మొత్తం 202 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

చండూరు (గట్టుప్పల్): గట్టుప్పల్‌లోని జెడ్పీహెచ్ ఎస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ రాములు తెలిపారు. బుధ వారం ఆయన పోలింగ్ కేంద్రానికి సిబ్బందితో కలిసి చేరుకున్నారు. అనంతరం మాట్లాడారు. మం డలంలో 21 ఓటర్లు ఉన్నారన్నారు. ఆయన వెంట ఎస్ఐ వెంకట్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు

నార్కట్‌పల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలిం గ్‌కు నార్కట్‌పల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఒక బూత్ ఏర్పాటు చేసినట్లు పోలింగ్ బూత్ పీఓ విజయ్‌కుమార్ తెలిపారు, పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్న సందర్భంగా పరిశీలించి మాట్లాడారు. మండలంలో 65 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

మైనింగ్ పర్మిషన్ రద్దు చేయాలని ధర్నా


తొండ గ్రామంలో జేసీబీ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తిరుమలగిరి : తొండ గ్రామం లోని సర్వే నంబర్ 98లో మైనిం గ్ పనులు ఆపాలని బుధవారం గ్రామస్తులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తొండ గ్రామంలో ఎలాంటి గ్రామ సభ ఆమోదం లేకుండా సర్వే నంబర్ 98లోని గుట్ట ప్రాంతాన్ని పటేల్ అండ్ కంపెనీకి లీజుకు ఇచ్చారని ఆరోపించారు. ఈ మైనింగ్ వల్ల చుట్టు పక్కల ప్రాంతాల రైతులు తీవ్రంగా ఇబ్బం దులు పడుతారని, బోరు, బావులు పూర్తిగా ఎండి పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ పక్కనే ఉన్న రైతు వేదిక, ఇమ్మిగ్రేషన్ షెడ్డు, క్రీడా ప్రాం గణం, డంపింగ్ యార్డులు పూర్తిగా దెబ్బతిం టాయని అన్నారు. చుట్టు పక్కల ఉన్న పేద రైతులు ఈ గుట్టపైనే పశువులను, జీవాలను మేపుకుం టారని తెలిపారు. ఇదే సర్వే నంబర్‌లో రూ.300 కోట్లతో ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం శంకుస్థాపన కూడా చేశారని అన్నారు. మైనిం గ్ పనులు చేపడితే పాఠశాల భవనాలు, పిల్లలు ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రభుత్వం వెం టనే మైనింగ్ పర్మిషన్ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు నీరటి ప్రవీణ్, ముత్యాల సోమయ్య, గొడుగు సోమనర్సయ్య, అంజయ్య, రమేష్, యాదగిరి, వెంకన్న, చంద్రయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.